జిల్లా వైద్యాధికారి శ్రీదేవికి వినతిపత్రం అందజేస్తున్న నర్సింగం

ఆశ వర్కర్ల పెండింగ్ వేతనాలివ్వాలి

జనగామ, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ) : రెండునెలలుగా పెండింగ్‌లో ఉన్న ఆశ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు, ఆశ వర్కర్స్ జిల్లా గౌరవాధ్యక్షుడు వేముల నర్సింగం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన డీఎంహెచ్‌వో శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు. రెండు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎలకంటి విజయ, నాయకులు ఎలకంటి సంధ్య, కళాకోళ వెంకట్ లక్ష్మి, మారపాక సుధ, ఇల్లందుల రాణి, చుక్క రజిత, ఈ సరిత పాల్గొన్నారు.

నల్లగొండ సభకు తరలిరావాలి : బీఆర్ఎస్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 13 నిర్వహిస్తున్న బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలం నుంచి వేలాదిగా గులాబీ శ్రేణులు, ప్రజలు తరలి రావాలని పార్టీ మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల కో ఆర్డినేటర్ ఫిరోజ్, ఎంపీపీ నాగజ్యోతీకృష్ణం రాజు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనుకయ్యగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న బహిరంగ సభకు ప్రజలు తరలి రావాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నరేందర్, నాయకులు షబ్బీర్, సిద్ధులు, ఉపేందర్‌రెడ్డి, జిల్లా సందీప్, వినోద్, బొమ్మెన సందీప్, వినయ్, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

జనగామ రూరల్ : కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కుల సాధనే లక్ష్యంగా మంగళవారం నల్లగొండలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని పార్టీ మండలాధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ కోరారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేఆర్ఎంబీకి అప్పగించడంతో రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నల్లగొండలో బహిరంగసభ నిర్వహిస్తున్నారన్నారు.

కథల పోటీల్లో ఆదర్శ విద్యార్థిని ప్రతిభ

సంజనను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణవేణి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కథల పోటీ ల్లో మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సంజన ప్రత్యేక బహుమతి దక్కించుకుంది. ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో విజేతలను ప్రకటించారు. సంజనకు బహుమతి లభించడంతో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందించారు. 'బాలల కోసం భారత్ రాజ్యాంగ ప్రవేశిక ' అనే పుస్తకాన్ని ఆమెకు బహూకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

CHANGE OF NAME

★I, MALYALA RAJESHWARA RAO (New Name), Previously called MALYALA RAJESHWAR (Old Name), and residing at H.No. 1-12, Issipet Village, Mogullapalle Mandal, Jayashankar Bhupalpally District, T.S. and solemnly declare.
NTW-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

- అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య



'ప్రజావాణి'లో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణి దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి సోమవారం కలెక్టరేట్‌లో 'ప్రజావాణి' నిర్వహించారు. తమ పక్క భూమిలో నిబంధనలకు విరుద్ధంగా సెల్ టవర్ నిర్మిస్తున్నారని జనగామ మండలం చీటకోడూరుకు చెందిన కే మోహన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఇప్పగూడెం పరిధిలోని చింతగట్టు సమ్మక్క జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జానపద కళాకారుల సంఘం ప్రతినిధులు కోరారు. తమ భూమిలో వేరే వారు బోరు వేసినందున విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండకు చెందిన గుంటి రాజమ్మ కలెక్టర్‌ను కోరారు. తనకు 20 సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చుపడ్డాయని, అధికారులు పరిశీలించి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని లింగాలఘనపురం మండలం వడిచర్లకు చెందిన జక్కు రవీందర్ కోరారు. పట్టా భూమికి పాసుబుక్ ఉన్నా తనకు తెలియకుండా అక్రమంగా ఇతరులకు పేర మార్చిడి చేశారని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని పాలకుర్తి మండలం ముత్తారానికి చెందిన దేశగాని సోమయ్య కోరారు. ప్రజావాణిలో 19 శాఖలకు సంబంధించి మొత్తం 60 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీఆర్డీవో మొగిలప్ప, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఏవో వినోద్‌కుమార్, డీఈవో రాము పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఈవీఎంల తనిఖీ

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎంల) ఫస్ట్ లెవెల్ చెకింగ్ కొనసాగుతున్నది. ఈ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య, ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ ఈవీఎం కన్సల్టెంట్ ఏ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్‌లో ఎఫ్ఎఎల్‌సీ కొనసాగుతున్నదని తెలిపారు. ఈనెల 14లోపు మిగిలిన ఈవీఎంల తనిఖీ పూర్తి చేస్తామని వివరించారు. 10 మంది ఇంజినీర్లు, 150 మంది సిబ్బందితో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతున్నదని అన్నారు. సీఈవో ఈవీఎం కన్సల్టెంట్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనల మేరకు జరుగుతున్న ఎఫ్ఎల్సీ ప్రక్రియను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక కలెక్టర్ సుహాసిని, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు రావెల రవి, విజయభాస్కర్, ప్రవీణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి

గ్రామాల్లో పర్యటించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఫిబ్రవరి 12: మండలంలోని ధర్మాపురం, కడవెండి, సీతారాంపురం, సింగరాజుపల్లి గ్రామాల్లో సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించారు. ధర్మాపురం లకావత్ తండాలో లకావత్ అమ్మిలి– బీమ్లానాయక్ కుమారుడు శ్రీకాంత్ వివాహం నిఖిలతో నిర్వహించగా వధూవరులను ఎర్రబెల్లి ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందించారు. కడివెండిలో బీఆర్ఎస్ నాయకుడు రేషపల్లి జనార్ధన్ (80) సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. సీతారాంపురంలో ఎంపీపీ బస్వ సావిత్రి నిర్మించిన నూతన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లిని వారు సన్మానించారు. అనంతోజు కృష్ణమూర్తి, గండిపెల్లి యాకయ్య, పోతిరెడ్డి లీనారెడ్డి, తాటిపల్లి మహేశ్, వంగ అర్జున్, ఏ యాదగిరి, గోపాల్‌దాస్ మల్లేశ్, ఎం నర్సింహులు, మోహ న్ నాయక్, ఎన్నెం చంద్రమౌళి, సోమరాజ్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుడికి గాయాలు

పాలకుర్తి, ఫిబ్రవరి12: మండలంలోని విస్నూరుకు చెందిన కల్లుగీత కార్మికుడు బాలగాని భిక్షపతి (82) సోమవారం తాటి చెట్టు పై నుంచి తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం బాధితుడిని హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు. ప్రభుత్వం బాధితుడికి ఆర్థిక సాయం అందించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లుగౌడ్ కోరారు.

వధువుకు పుస్తెమట్టెలు అందజేత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది నాగయ్య కుమార్తె కల్యాణి వివాహం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తాతిరెడ్డి భవానీశశిధర్‌రెడ్డి వధువుకు పుస్తెమట్టెలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు బంగారు మల్లయ్య, గుడ్ల ఆనందం, బంగారు రవి, వెల్దండ మహేందర్, ఫీల్డు అసిస్టెంటు శ్రీరాముల కనకయ్య, కారోబార్ గొల్లపల్లి బాబుగౌడ్ నాయకులు మంతపురి సురేశ్, ఎం విజేందర్, బంగారు సురేశ్ పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

పాలకుర్తి, ఫిబ్రవరి12: మండలంలోని బమ్మెర ప్రభుత్వ పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన కే నాగచారి సోమవారం రూ.11 వేల విలువైన మైక్ సెట్ సౌండ్ సిస్టమ్‌ను అందించారు. బస్టాండ్ కూడలి వద్ద మహాకవి పోతన విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. హెచ్ఎం రామ్మోహన్ రావు, మాజీ సర్పంచ్ నాగభూషణం పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

దేవరుప్పుల, ఫిబ్రవరి 12: జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అబాకస్ టాలెంట్ టెస్ట్‌లో మండలానికి చెందిన సాయిప్రశాంతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి విజేతలుగా నిలిచారని పాఠశాల కరెస్పాండెంట్ పాండు కృష్ణ తెలిపారు. జూనియర్ విభాగంలో 3వ తరగతి చదువుతున్న మాయ శివ మొదటి స్థానం, సీనియర్ విభాగంలో 5వ తరగతి చదువుతున్న ఈ శ్రీహిత మూడో స్థానం సాధించినట్లు వివరించారు. వీరిని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

16న దేశవ్యాప్త సమ్మె

- కేంద్రప్రభుత్వ విధానాలపై ఉద్యమం
- భవన నిర్మాణ కార్మిక సంఘం వెల్లడి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

జనగామ, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్త సమ్మె, బంద్ నిర్వహిస్తున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ) నాయకులు తెలిపారు. ఈ మేరకు సంఘం పట్టణ కార్యదర్శి రాగల్ల అంజయ్య, నాయకులు గంగరబోయిన మల్లేశ్‌రాజ్ సోమవారం దేశవ్యాప్త సమ్మె, బంద్‌కు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, దీనికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. కార్మికులకు మేలు చేసే చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుకూలంగా తెచ్చిన నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వివాహ, ప్రసూతి కానుకగా రూ.లక్ష చొప్పున సాయం అందించాలన్నారారు. అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, కుమార్, సైదులు, శంకర్, మల్లేశ్, పుష్ప, లక్ష్మి, వెంకటమ్మ, నరేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి సీఐగా మహేందర్‌రెడ్డి

పాలకుర్తి : సీఐగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి

ఎస్సై సాయి ప్రసన్నకుమార్

దేవరుప్పుల ఎస్సై చెన్నకేశవులు

పాలకుర్తి, ఫిబ్రవరి12: పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జీ మహేందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన దేవనపల్లి విశ్వేశ్వర్ ధర్మసాగర్ సీఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు.

పాలకుర్తి ఎస్సైగా సాయిప్రసన్న కుమార్

పాలకుర్తి ఎస్సైగా మోడెం సాయిప్రసన్న కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సై తాళ్ల శ్రీకాంత్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సాయిప్రసన్నకుమార్ బాధ్యతలు చేపట్టారు.

దేవరుప్పల ఎస్సైగా చెన్నకేశవులు

దేవరుప్పుల : దేవరుప్పుల ఎస్సైగా ఎన్ చెన్నకేశవులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన శ్రవణ్‌కుమార్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో హనుమకొండ పోలీస్‌స్టేషన్ నుంచి చెన్నకేశవులు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై చెన్నకేశవులు మాట్లాడుతూ ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తామన్నారు. గంజాయి తోపాటు నిషేధిత మత్తు పదార్థాలు అమ్మేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మాజీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

మాజీ సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

కొడకండ్ల, ఫిబ్రవరి 12 : గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం గత నెలలో ముగిసిన నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో మాజీ సర్పంచ్‌లను ఎంపీపీ ధరావత్ జ్యోతీరవీంద్రగాంధీనాయక్, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ ఆధ్వర్యంలో సత్కరించారు. మండలంలోని 21 గ్రామాల మాజీ సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈజీసీ సభ్యుడు అందెయాకయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింది రామోజీ, వైస్ ఎంపీపీ వీరసోములు, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, రాములు నాయక్, తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీవో నాగశేషాద్రిసూరి, ఏపీవో నరిగె కుమారస్వామి, డాక్టర్ హరికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు కుందూరు అమరేందర్‌రెడ్డి, దేశగాని సతీశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మంగ్యానాయక్ పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్యకు సంగీత, నాటక అకాడమీ సన్మానం

దేవరుప్పుల, ఫిబ్రవరి 12: ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం రాత్రి హైదరాబాద్‌లో సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. గానగంధర్వ ఘంటసాల శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శిల్పకళావేదికలో జరిగిన సభలో గడ్డం సమ్మయ్యను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రముఖ సినీ గాయని సుశీల మాట్లాడుతూ గ్రామీణ కళలను ప్రదర్శిస్తున్న గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం ఆనందకరమన్నారు.

నీర్మాలలో వార్డు సభ్యులకు..

దేవరుప్పుల, ఫిబ్రవరి 12: మండలంలోని నీర్మాల గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం వీడ్కోలు పలికి సత్కరించారు. జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, ఎంపీటీసీ మేడ కళ్యాణి, మండల నాయకులు పల్లా సుందరాంరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్ నేతృత్వంలో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త జలేందర్‌రెడ్డి, బండ రవీందర్‌రెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి,కాసర్ల దయాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కుతాటి నర్సింహులు, ఎన్నెం చంద్రమౌళి, మేడ రాంచందర్, మేడ వెంకట్, బద్రి, మైసయ్య, రమేశ్, చిరంజీవి, నర్సయ్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి

బచ్చన్నపేట: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో సోమవారం మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. పూజారి గణపు రం ఆనంద్, అర్చకుడు ఆర్వపల్లి కృష్ణశర్మ నేతృత్వంలో హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పద్మశాలీ కులస్తులతోపాటు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం ఉత్సవమూర్తులను ట్రాక్టర్‌పై ఊరే గింపుగా తీసుకెళ్లి చీర తయారు చేసి పార్వతి అమ్మవారికి సమర్పించారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్: పద్మశాలి యువజన పరపతి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పరపతి సంఘం అధ్యక్షుడు గడ్డం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సాంబారి సత్యనారాయణ, వేల సురేందర్, కూరపాటి శ్రీనివాస్, గడ్డం విష్ణు, శంకర్, దిడ్డి సత్యనారాయణ, కుసుమ సాంబశివ, వనం చందులే పూజారి కలకోట నరేశ్, పిట్ట లక్ష్మినారాయణ, గబ్బెట రామస్వామి, మామిడాల వెంకటేశ్వర్లు, బొద్దున రవి, గుండు రమేశ్, కూరపాటి యాదగిరి, నల్ల భిక్షపతి, వనం సారంగం, రాజుకుమార్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జిల్లాలో ఆరుగురు ఎంపీడీవోల బదిలీ

జనగామ, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ) : జనగామ జిల్లాలోని వివిధ మండలాలల్లో పనిచేస్తున్న ఆరుగురు ఎంపీడీవోలను వివిధ జిల్లాలకు బదిలీ చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా నుంచి సురేందర్ నాయక్, అశోక్‌కుమార్, శ్రీధర్ స్వామి ఖమ్మం జిల్లాకు, వేణుగోపాల్‌రెడ్డి సిద్ధిపేట, రాజాత్రివిక్రమ్ యాదాద్రి భువనగిరి, హసాసింగ్ సూర్యాపేట జిల్లాకు బదిలీ అయ్యారు. వీరంతా ఆయా జిల్లాల కలెక్టర్లకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. వారి స్థానంలో వివిధ జిల్లాల నుంచి ఆరుగురిని కేటాయించారు. జలంధర్‌రెడ్డి, రాములు, ఉమాదేవి (యాదాద్రి భువనగిరి), బీ శంకర్ (భద్రాద్రి కొత్తగూడెం), లక్ష్మీనారాయణ (వికారాబాద్), శ్రీనివాసులు (ఖమ్మం) నుంచి వచ్చిన వీరంతా జనగామ జిల్లా కలెక్టర్‌కు రిపోర్టు చేసిన తర్వాత మండలాలను కేటాయిస్తారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 12 : మండలంలోని నమిలిగొండకు చెందిన 140 మంది నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని పలువురు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లకు ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి గాదె శ్రీధర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమిలిగొండలో 140 మంది నిరుపేదలను గత సంవత్సరం క్రితం ఎంపిక చేసి సర్వే నంబర్ 175లో ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున స్థలం ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. కానీ నేటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడంతోపాటు గృహ నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున సాయం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సీఐని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఐకి బీఆర్ఎస్ శ్రేణుల శుభాకాంక్షలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 12 : స్టేషన్‌ఘన్‌పూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ముస్కు రాజును బీఆర్ఎస్ నాయకులు సోమవారం సత్కరించారు. ఈ మేరకు సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, రైతుబంధు సమితి చాగల్లు కో ఆర్డినేటర్ మాదిరెడ్డి రాఘవారెడ్డి సీఐకి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోగుల సుధాకర్ పటేల్, గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్ ఉన్నారు.

వైద్యం అందక పశువుల మృత్యువాత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 12 : సకాలంలో వైద్య అందక పశువులు మృత్యువాత పడుతున్నాయని పలువురు రైతులు ఆరోపించారు. మండలంలోని గంగాపూర్‌లో రైతు బీ మహేందర్‌కు చెందిన పాడి ఆవు అకస్మాత్తుగా మరణించింది. ఆవు అనారోగ్యంతో ఉండడంతో పశువుల డాక్టర్‌కు ఫోన్ చేసి చికిత్స అందించాలని విజ్ఞప్తి చేసినా స్పందించలేదని పలువురు తెలిపారు. చేసేదేమీ లేక ప్రైవేట్ డాక్టర్‌ను తీసుకువచ్చి వైద్యం చేయించగా మరుసటి రోజే ఆవు మృతిచెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల డాక్టర్ సకాలంలో స్పందించి ఉంటే తన రూ.70వేల విలువైన ఆవు బతికేదని మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్